# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఫిబ్రవరి 07 శుక్రవారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 199

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# గీత దాటొద్దు..!



ఎమ్మెల్యేలకు ఏమైనా సమస్యలుంటే పార్టీకి చెప్పాలి తప్ప బహిరంగంగా మాట్లాడటం మంచిది కాదని, అలా చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లే ప్రమాదముంటుందని.. ఎవరూ పార్టీ గీతను దాటొద్దని, ఇలాంటివి ఎవరు చేసినా సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరోక్షంగా హెచ్చరించినట్లు తెలిసింది.

**అందరికీ ఎల్లవేళలా అందుబాటు**

- సమస్యలుంటే పార్టీకి చెప్పండి
- బహిరంగంగా మాట్లాడటం మంచిది కాదు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక
- 'స్థానిక' ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం..
- పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం దిశానిర్దేశం

హైదరాబాద్:ఎమ్మెల్యేలకు ఏమైనా సమస్యలుంటే పార్టీకి చెప్పాలి తప్ప బహిరంగంగా మాట్లాడటం మంచిది కాదని, అలా చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లే ప్రమాదముంటుందని.. ఎవరూ పార్టీ గీతను దాటొద్దని, ఇలాంటివి ఎవరు చేసినా సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరోక్షంగా హెచ్చరించినట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ తప్పనిసరిగా విజయం సాధించాలని.. ఇందుకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించి చెప్పడానికి అంతా కృషి చేయాలని సూచించినట్లు తెలిసింది. గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎల్పీ సమావేశం జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మాట్లాడిన తర్వాత చివర్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సుమారు ఐదున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశానికి మీడియాను అనుమతించలేదు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి. అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉన్నాను

"ఎవరికి ఏ సమస్య ఉన్నా చెప్పుకోవడానికి నేను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నాను. నాతో చెప్పడం కుదరకపోతే పీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జికి లేదా ఏఐసీసీ పెద్దలకు.. ఇలా ఎవరికైనా చెప్పొచ్చు. ఇలా చెప్పుకోవాలనుకునేవారికి కావాలంటే నేనే అపాయింట్‌మెంట్ ఇప్పిస్తాను.



2లో

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

- విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం
- కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత
- ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి




2లో

## వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీకాదు

- ఏళ్లుగా అక్రమ వసలదారులను పంపిచేస్తున్నఅ మెరికా
- ఇది మన దేశానికే కాదు..అన్ని దేశాలకు వర్తిస్తుంది
- రాజ్యసభలో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటన
- వలసదారులకు బేడీలు వేశారని విపక్ష ఎంపిల ఆందోళన



## కేంద్ర కేబినేట్ ముందుకు కొత్త ఆదాయచట్టం

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఉండబోతున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడించిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు,

బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు. ఈ బిల్లులో

సుదీర్ఘ వాక్యాలు ఎక్కడా ఉండబోవని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు.

కొత్తగా ఎలాంటి పన్నులు గానీ, అదనపు భారాలు గానీ ఉండబోవన్నారు. కేవలం న్యాయ కోవిదులకే కాకుండా సామాన్యులు సైతం సులువుగా అర్థం చేసుకునే విధంగా ఉండాలన్న సంకల్పంతో ఈ బిల్లును రూపొందిచినట్లు తెలిపారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్

రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల హడావుడి మొదలైంది. స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ ఇప్పటికే సూచించింది. అభ్యర్థులు కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై తెలంగాణ ఎన్నికల సంఘం నుంచి కీలక అప్డేట్ వచ్చింది.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌లు, బూత్‌లు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకానికి తెలంగాణ ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు సైతం




జారీ చేసింది. బీసీ ప్రత్యేక కమిషన్ త్వరలోనే రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ఇవ్వనుంది. ఆ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదలకు సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణను ప్రారంభించారు. ముందుగా.. ప్రతి జిల్లాకు 10 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా జిల్లాల్లోని మిగితా సిబ్బందికి శిక్షణ ఇప్పించనున్నారు. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి కాగా.. రేపటి నుంచి జిల్లాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు. సర్పంచ్, వార్డుమెంబర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం (ఫిబ్రవరి 5) అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒకటి లేదా రెండు దఫాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. సమావేశం తర్వాత..

**మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్‌బాక్స్‌లు, బూత్‌లు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది.**

ఎన్నికల షెడ్యూలుపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు అంటున్నారు. మొత్తంగా ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టే అధికారం లేదు

హైదరాబాద్: ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదని, దీనికి సంబంధించి చట్టం స్పష్టంగా ఉందని హైకోర్టు తేల్చిచెప్పింది. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ మార్గదర్శకాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావని స్పష్టంచేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో సర్వే నంబరు 132/సీ/బీ/1/2లోని 1.26 ఎకరాలను విక్రయించడానికి ధరణి పోర్టల్‌లో స్లాట్ బుకింగ్‌కు అవకాశం లేకుండా నిలిపివేయడాన్ని సవాలు చేస్తూ బాచుపల్లికి చెందిన ఎస్.వెంకటసుబ్బయ్య హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... "పిటిషనర్ ఆ భూమిని సాదాబైనామా కింద కొన్నారు. 1992లో క్రమబద్ధీకరించుకున్నారు. పెట్టుబడి రాయితీ కింద ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందారు. ఈ భూమిని విక్రయించడానికి రిజిస్ట్రేషన్ ఫీజు తదితరాలతో కలిపి చలానాగా రూ.30.35 లక్షలు చెల్లించి, విక్రయం కోసం స్లాట్‌బుక్ చేసుకోవాలనుకుంటే బ్లాక్ చేశారు. జుల్ఫికర్ అలీఖాన్ అనే వ్యక్తి ఇచ్చిన వినతిపత్రం ఆధారంగా భూపరిపాలన ప్రధాన



కమిషనర్(సీసీఎల్ఏ) రిజిస్ట్రేషన్ జరగకుండా ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఇలా చేయడం సహజ న్యాయసూత్రాలకు, రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏలోని నిబంధనలకు విరుద్ధం" అని వివరించారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి...

"సెక్షన్ 22ఏలో పొందుపరచిన విభాగంలో లేని ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదని చట్టం స్పష్టంగా చెబుతోంది. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చే అంశంపై వింజమూరి రాజగోపాలాచారి వర్సెస్ రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి కేసులో ఇదే హైకోర్టు ఫుల్‌బెంచ్ మార్గదర్శకాలు జారీ చేసింది. సెక్షన్ 22ఏ(1)లోని ఏ నుంచి డీ వరకు ఉన్న క్లాజుల ప్రకారం నిషేధిత జాబితా ఆస్తులను రిజిస్ట్రేషన్ అధికారులు తిరస్కరించవచ్చు.

## కులగణన సర్వేలో పాల్గొనని వారికి సూపర్ ఛాన్స్..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. దీనిపై రకరకాల చర్చలు తెరపైకి వస్తున్నాయి.. ఈ క్రమంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కులగణనలో చాలా మంది పాల్గొనలేదని.. వారి వివరాలు రిపోర్టులో లేవని పలువురు ఆరోపిస్తుండటంతో.. వాళ్లకు మరో ఛాన్స్ ఇస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ముందుకొచ్చి వివరాలు ఇస్తే.. తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

తెలంగాణ ప్రస్తుతం కులగణన సర్వే రిపోర్టుపై సర్వత్రా చర్చనడుస్తోంది. అయితే.. ఈ కులగణన సర్వేలో చాలా మంది పాల్గొనలేదని.. వారికి సంబంధించిన డేటా రిపోర్టులో లేదన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిలో ఆసక్తి ఉన్నవారు ఇప్పుడైనా సరే.. ముందుకొచ్చి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం చూపించేందుకు ఈ కులగణన సర్వే సమాచారం ఉపయోగపడు తుందని భట్టి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కులగణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘ కసరత్తు చేసినట్లు భట్టి వివరించారు. కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని చెప్పారు. దేశంలోనే తొలిసారి కులగణన సర్వేను పూర్తిచేసింది తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న కులగణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ఈ సర్వే



రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్స్రే లాంటిదని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సామాజిక, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల అమలుకు సర్వే సమాచారాన్ని వినియోగించనున్నట్టు పేర్కొన్నారు.

కులగణన జరగొద్దని కొంతమంది చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. సర్వే సక్సెస్ అయ్యేందుకు సహకరించిన ప్రజలకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు భట్టి ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడినవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. త్వరలోనే మీడియా సమావేశం నిర్వహించి సర్వే జరిగిన తీరును ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

న్యూఢిల్లీ:యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని

కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం.



మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు.
కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది.

యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్దమన్నారు.

సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ అధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

# ఒడిదుడుకులను ఎదుర్కొన్న సూచీలు

భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ భారీ నష్టాలతో ముగిసింది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. శుక్రవారం ఆర్బీఐ పాలసీ వెలువడనుంది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి కూడా సూచీలు ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ఉంది. చివరికి నష్టాలతో ముగిసింది. సెన్సెక్స్ 213 పాయింట్లు నష్టపోయి 78, 058 దగ్గర ముగియగా.. నిఫ్టీ 92 పాయింట్లు నష్టపోయి 23, 603 దగ్గర ముగిసింది. ఇక రూపాయి విలువ డాలర్‌తో

పోలిస్తే 87.57 దగ్గర సరికొత్త కనిష్ట స్థాయిలో ముగిసింది. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఎన్‌టీపీసీ అత్యధికంగా నష్టపోగా.. సిఎ÷-లా, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టాటా కన్స్యూమర్ లాభపడ్డాయి. రంగాలలో ఫార్మా, ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ఆటో, ఎఫ్ఎంసిజి, రియాల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1-2 శాతం మధ్య పడిపోయాయి. మెటల్, పీఎస్‌యు బ్యాంక్, ఎనర్జీ, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్ 0.4-0.8 శాతం క్షీణించాయి.



# పార్టీ గీతను దాటొద్దు..!

నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు
## మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్:** హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరులా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంబిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు. మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడించిన విషయం విదితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు.

ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్ల డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు.

# సుపారీ గ్యాంగ్‌తో మమత హత్య

**కరీంనగర్:** కరీంనగర్ జిల్లాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు.

బెల్లంపల్లికి చెందిన మమతను జనవరి 27న హత్య చేసి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి శివారులో పడేసిన విషయం తెలిసిందే. వివాహేతర సంబంధమే మమత హత్యకు కారణమని పోలీసులు నిర్ధరించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాసిపేటకు చెందిన మమత.. జనవరి 27న తన కుమారుడితో కలిసి బెల్లంపల్లి నుంచి కారులో బయలుదేరింది. ఆ తర్వాత కరీంగనర్ జిల్లా కొండనపల్లి శివారులో శవమై కనిపించింది. తల్లితో పాటు ఉన్న నాలుగేళ్ల బాలుడు ధ్రువ కనిపించకుండా పోయాడు. స్థానికంగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో నిందితులు పరారైన కారు నంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరికి చెన్నైలోని ఒక లాడ్జిలో బాలుడు క్షేమంగా ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి సంరక్షణలోకి తీసుకున్నారు. బాలుడిని అతని నానమ్మకు అప్పగించారు.

నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం వివాహేతర సంబంధమే హత్యకు కారణమని నిర్ధరించారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. మమత.. భర్తతో విడిపోయి సింగరేణి ఉద్యోగి భాస్కర్‌తో కలిసి ఉంటుందని గుర్తించారు. మమతకు భారీగా డబ్బు ఇస్తున్నాడని భాస్కర్ కుటుంబం తీవ్ర ఆగ్రహంతో ఉండేది. ఈ క్రమంలోనే భాస్కర్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు సుపారీ ఇచ్చి మమతను హత్య చేయించినట్లు పోలీసులు తేల్చారు. భాస్కర్ సోదరి, ఆమె స్నేహితుడు రఘు, సుపారీ కిల్లర్ కల్యాణ్, భాస్కర్ తండ్రి, అక్క సమీప బంధువును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్నికల హామీలకు కట్టుబడి ఉన్నాం

కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలుపై మంత్రులతో చర్చించారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా డీఎస్సీ

నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని సీఎం అన్నారు. అందరూ గేరు మార్చాలని సూచించారు. 'మొదటి ఆరు నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదు. ఇకపై ఎవరినీ ఉపేక్షించను. నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా తీసుకోవచ్చు. వాట్సప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తోంది. వివిధ పథకాల అమలు తీరుపై చేయిస్తోన్న సర్వేల్లో సానుకూల స్పందన వస్తోంది' అని అన్నారు.


ఇకపై నాణ్యమైన, పోషక విలువలు కలిగి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ వివరించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకొచ్చిన మార్పులను లోకేశ్ ప్రస్తావించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారాన్ని లోకేశ్ కోరారు. ఈ పథకం అమలుకు అవసరమైన నాణ్యమైన పోషకాలు కలిగిన సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఎఆర్ ఎస్ఐ ఆత్మహత్య

ములుగు,:: గోవిందరావుపేట మండలం ప్రసాలో నివాసం ఉంటున్న ఏఆర్ ఎస్ఐ సుర్ణపాక లక్ష్మీనర్సు (36) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో గురువారం కలకలం సృష్టించింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని 15వ బెటాలియన్‌కు చెందిన లక్ష్మీనర్సు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ ఎస్ఐగా పని చేస్తున్నారు. కుటుంబంతో ములుగు జిల్లా గోవిందరావుపేట పస్రాలో నివాసం ఉంటున్నారు. ఆయన స్వస్థలం కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలం మాణిక్యారం. ఆయన నివాసంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. చుట్టుపక్కలవారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దాంతో

పస్రా ఎస్ఐ కమలాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలతోనే ఆయన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇదిలా ఉండగా.. మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, భార్యాభర్తల మధ్య బుధవారం గొడవ జరిగిందని.. దాంతో భార్యను ఇంటి నుంచి ఎస్ఐ గెంటి వేశారని.. దాంతో ఆమె హన్మకొండలోని బంధువుల ఇంటికి పిల్లలతో కలిసి వెళ్లినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## విలాస జీవితం కోసం నకిలీ దందా




హైదరాబాద్:విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడ్డ పలువురు యువకులు నకిలీ విద్యార్హత పత్రాలను సృష్టిస్తూ అమాయకులను మోసాగిస్తున్నారని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ స్వామి తెలిపారు. శాలిబండ ప్రాంత వాసి అబ్దుల్ ఖదిర్ (47) చిన్నచిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గురువారం మీడియాతో చెప్పారు. ప్రైవేట్ కంపెనీల్లో సంపాదిస్తున్న నెలవారీ వేతనంతో విలాసవంతమైన జీవితం గడపలేకున్నాడన్నారు. నగరంలో ఉద్యోగ రీత్యా, విదేశాలకు వెళ్లాలనుకునే నిరుద్యోగులకు నకిలీ విద్యార్హత పత్రాలను అంటగట్టి సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు. ఇందుకోసం అతని స్నేహితుడైన మహమ్మద్ షకీల్ (37)కు తన ప్లాన్ వివరించి డబ్బులు సంపాదించడానికి సులువైన మార్గమని సూచించాడు. కాన్పూర్ నివాసి సంజయ్ శర్మ అలియాస్ సాహిల్ శర్మతో నిందితులు సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్ నగరంలో నిందితులు అమాయకులను గుర్తిస్తూ వారికి దేశంలోని విశ్వవిద్యాలయాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని చెప్పి, భాదితుల అవసరాల మేరకు నగదును డిమాండ్ చేసే వారు. బాధితుల నుండి నగదు తీసుకున్న నిందితులు సాహిల్ శర్మకు వివరాలు అందించేవారు. సాహిల్ శర్మ బాధితుల వివరాలతో నకిలీ విద్యార్హత పత్రాలను తయారు చేసి వాటిని అబ్దుల్ ఖదిర్‌కు కొరియర్‌లో పంపేవాడు. వాటిని నిందితులు అమాయకులకు అంటగట్టేవారు. నిందితుల గురించి.. నకిలీ విద్యార్హత పత్రాల తయారీ గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు డబీర్ పుర పోలీసులతో కలసి బుధవారం చంచల్‌గూడ న్యూ రోడ్‌లోని డైమండ్ హోటల్‌లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై హైదరాబాద్‌లోని కంచన్ బాగ్, చంద్రయణ గుట్ట, హుస్నేని ఆలం పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల వద్ద నుండి కాకతీయ విశ్వవిద్యాలయనికి చెందిన నకిలీ సర్టిఫికెట్లు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఎనిమిది నకిలీ సర్టిఫికెట్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ / సీనియర్ సెకండరీ ఎడ్యుకేషన్ కు చెందిన (10) నకిలీ సర్టిఫికెట్లు,న్యూఢిల్లీ, అన్నామలై విశ్వవిద్యాలయం నకిలీ సర్టిఫికెట్లతోపాటు ఓ ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అదనపు డీసీపీ స్వామి తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో మలక్ పేట్ ఏసీపీ శ్యాంసుందర్‌తోపాటు ఇన్స్పెక్టర్ నాను నాయక్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీకాదు

**న్యూఢిల్లీ:** అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే పక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ



సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు.

భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ.. ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించినదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఇలా ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు.

దీనికి ముందు జైశంకర్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మరోవైపు, వలసదారుల భద్రత కోసం కేంద్రం కొత్త చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులు బుధవారం అమృత్‌సర్‌లో దిగారు. వారిని అమానవీయ పరిస్థితుల్లో తరలించారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధానితో విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇక ప్రతిపక్ష ఎంపీల నిరసనలతో ఉభయ సభల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దిగువసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ అంశంపై మంత్రి పార్లమెంట్‌లో ప్రకటన చేయనున్నారు. అలాగే విదేశాల్లో ఉన్న భారత విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వలసదారులు వెనక్కి రావడంతో కేంద్రం వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉపాధి కోసం సురక్షితమైన, క్రమబద్ధమైన

వలసలను ప్రోత్సహించేలా ఈ కొత్త చట్టంలో విధివిధానాలు ఉండనున్నట్లు సమాచారం. 'గతంలోనూ భారత వలసదారులను స్వదేశానికి తరలించారు. కానీ ఈవిధంగా మాత్రం జరగలేదని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్

అన్నారు. మన పౌరుల చేతికి బేడీలు వేయడం అవమానకరం' అని థరూర్ విమర్శలు చేశారు. భారత వలసదారులచేతులకు సంకెళ్లు.. కాళ్లకు గొలుసులు వేసి స్వదేశానికి పంపించినట్లు కొన్ని దృశ్యాలు

సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఇదికాస్తా రాజకీయ వివాదానికి దారితీసింది. ఈనేపథ్యంలో కేంద్రం దీనిపై స్పందించింది. ఆ ఫొటోల్లో ఉన్నది భారతీయులు కారని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ డిపార్ట్‌మెంట్ ఆ ఫొటోలపై నిజ నిర్ధరణ పక్రియ చేపట్టింది. అందులో అవి 'ఫేక్' అని తేలినట్లు పీఐబీ వెల్లడించింది.

వేగుచుక్క

# లైంగిక వేధింపులను ధైర్యంగా ఎదిరించాలి.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 6:**

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని, కానీ పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు పెరుగుతుండటం వారి ప్రగతికి ప్రతిబంధకంగా మారుతోందని జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత అన్నారు. లైంగిక వేధింపులను ధైర్యంగా ఎదిరించాలని, మహిళలు శారీరకంగా, మానసికంగా క్షోభకు గురి కావద్దని సూచించారు. గురువారం నగరంలోని పోలిస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మహిళలు పనిచేసే చోట జరుగుతున్న లైంగిక వేధింపుల పై అవగాహన సదస్సు నిర్వహించి, పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత మాట్లాడుతూ, స్త్రీలపై అత్యాచారానికి పాల్పడినా, శారీరక సంబంధం పెట్టుకొమ్మని బలవంతం చేసినా, వారితో అశ్లీల పదజాలం వాడినా, అశ్లీలంగా ఎటువంటి సైగలు చేసినా, అశ్లీల చిత్రాలు తీసినా, చూపించినా, శారీరకంగా గాని, మానసికంగా గాని వారిని ఎటువంటి లైంగిక ఇబ్బందులకు గురిచేసినా అవి లైంగిక వేధింపుల క్రిందికి వస్తాయనీ పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వరంగ సంస్థ, ప్రైవేటు సంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు కర్మాగారం, విద్యాసంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ సంస్థ, సొసైటీ, ట్రస్టు, ఎన్జీవో, సేవలందించే సంస్థ, ఆసుపత్రి లలో మహిళపై లైంగికంగా వేధిస్తే వెంటనే స్థానిక పోలిస్ స్టేషన్ లో లేదా షీ టీమ్,భరోసా కేంద్రాలలో ఫిర్యాదు చేయాలని సూచించారు.మహిళలు పని చేసే చోటు లైంగిక వేధింపులకు గురికాకుండా అందుకు సంబంధించిన పరిశ్రమలు లేదా కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పని చేసే చోటు మహిళలకు లైంగిక వేధింపులకు గురి చేసినట్లయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా మహిళలు న్యాయ సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని, సలహాల కోసం 15100 నంబర్ కు ఫోన్ చేసి సలహాలు పందవచ్చని అన్నారు.ప్రస్తుతం యువత సోషల్ మీడియాలో వివిధ ఛాయాచిత్రాలు వీడియోలు భద్రంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఫోటోలు వీడియోల ద్వారా సైబర్ నేరగాళ్లు పన్నాగం వేసి మహిళలను వేధిస్తున్నారని, వారి ఖాతా నుంచి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. చట్టాన్ని దుర్వినియోగ పరుస్తూ తప్పుడు ఫిర్యాదులను చేయవద్దని కోరారు.

**ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు.**

ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో పనిచేసే మహిళలు, పది మంది కాని అంతకంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్నట్లయితే అక్కడ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (%×జజ%) ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటర్నల్ కమిటి సభ్యుల పేర్లు, సెల్ నెంబర్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలవారి కార్యాలయాల్లో అందరికి కనిపించే విధంగా బోర్డు ఉండాలని, అక్కడ పనిచేసే మహిళ వేధింపులకు గురి అయితే ఆ ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ కమిటి విచారణ జరిపి వారి సర్వీస్ రూల్స్ ప్రకారం చర్య తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ పి. పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుష్బూ ఉపాధ్యాయ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, కంప్లైంట్ –రిటీ చైర్ పర్సన్ నీరజ రెడ్డి, అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డీ.సీ.పీ (ఏ ఆర్) కె.రామచంద్ర రావు, నిజామాబాద్ ఏసిపి రాజ వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీ శ్రీనివాసరావు, సి.ఐలు , ఆర్.ఐ,లు ఎస్.ఐలు, ఎఆర్ఎస్.ఐ లు, పోలీస్ మహిళా ఉద్యోగినులు హాజరు అయ్యారు.

**మహిళలు శారీరకంగా, మానసికంగా క్షోభకు గురి కావద్దు.**

**జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత.**

# నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తా.

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 6:**

నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి అంతర్జాతీయ పాఠశాల నెలకొల్పుతానని చెప్పి మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పనలోను పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. తెలంగాణలో విద్యారంగం కుంటుపడిందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశాయన్నారు. నిరుద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులను పట్టించుకోవడం లేదని, 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన నోటిఫికేషన్లకే ఉద్యోగా లిచ్చి కాంగ్రెస్ చేతులు దులుపుకుందని విమర్శించారు. యువవికాసం గ్యారంటీ ఏమైందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

అన్ని సమస్యలను మండలిలో ప్రశ్నించే గొంతుకనవుతానని, ఎమ్మెల్యేగా తనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, వెంకటరమణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 12 కోట్ల గంజాయి కాల్చివేత.

**1700 కేజీల గంజాయి, 64 కేజీల ఆల్పోజోలం దహనం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 6:**

నిజామాబాద్, బోధన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 154 కేసుల్లో పట్టుబడిన రూ. 12 కోట్ల విలువ చేసే గంజాయి, మత్తు పదార్థాలను గురువారం కాల్చివేశారు. నిజామాబాద్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు నిజమా బాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కే. మల్లారెడ్డి ఇతర యంత్రాంగం నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లిలో ఉన్న ప్రభుత్వ అమోదిత కాల్చివేత కంపెనీ శ్రీ మేడికేర్‌లో గంజాయి, మత్తు పదార్థాలను కాల్చివేశారు. వాటిల్లో 1700.5 కిలోల గంజాయి, 64.27 కిలోల ఆల్ఫ్రజోలం, 72.2 కిలోల డ్కజోఫా మ్, ఒక గంజా యి మొక్కను కాల్చివేశారు. గంజాయి, మత్తు మందులను కాల్చివేసిన నిజామాబాద్ ఎక్సైజ్ అధికారులను ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.





# జాన్ వెస్లీకి విద్యార్థి సంఘాల అభినందనలు.

**వేగుచుక్క న్యూస్, హైదారాబాద్:**

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనా జాన్ వెస్లీ ని ఉస్మానియా యూనివర్సిటీలో గురువారం వివిధ విద్యార్థి సంఘాలు , పరిశోధక విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని, కమ్యూనిస్టు పార్టీలు ఐక్యతతో ప్రత్యామ్నాయ రాజకీయాలు నిర్దేశించే స్థితిలో ఉండాలని విద్యార్థి నాయకులు కోరడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రొఫెసర్లతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖాముఖి

కార్యక్రమం ఫిబ్రవరి 17వ తేదీన నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి , నాయకులు కోట శ్రీనివాస్, ఎస్.నాగేశ్వర్, పాల్వాయి నాగేష్, వలిగొండ. నరసింహ, క్రిష్ణ, బాలు, లెనిన్ రాజు, నాగరాజు చక్రవర్తి, చరణ్య తదితరులు ఉన్నారు.

# బర్డ్ ఫ్లూ" పై అప్రమత్తంగా ఉండాలి.

**- కోళ్ళ పెంపకం దారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశం.**



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఫిబ్రవరి 6:**



మహారాష్ట్ర లాతూర్ జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభలినందున జిల్లాలోని కోళ్ళ పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కోళ్ళ రైతులకు, పశు సంవర్ధక శాఖ సిబ్బందికి కోళ్లలో వచ్చే వివిధ వ్యాధులు ముఖ్యంగా ఏవియన్ ఇన్ఫ్లుంజ్ గూర్చి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మహారాష్ట్ర సరహద్దున మన కామారెడ్డి జిల్లా ఉన్నందున జిల్లాలోని కోళ్ళ పెంపకం దారులకు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి అవగాహన సదస్సులను నిర్వహించాలని తెలియజేసారు. వ్యాధి సోకక ముందు నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. చనిపోయిన కోళ్లను దూరంగా పారవేయాలని (ప్రాపర్ డిస్పోజల్) తెలిపారు. వ్యాక్సినేషన్, ఇమ్యూనిసేషన్ బూస్టర్ వాడాలని తెలిపారు. మహారాష్ట్ర నుండి కోళ్ళ రవాణా జిల్లాలోకి రాకుండా సరిహద్దున చెక్ పోస్టుల్లో తనిఖీలు నిర్వహించాలని

తెలిపారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మండల పశు వైద్యాధికారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖాధికారి కే. సంజయ్ కుమార్, సహాయ సంచాలకులు శ్రీనివాస్, భాస్కరన్, డాక్టర్ ఆర్.దేవేందర్, పశు వైద్యులు, పారా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విధులకు ఆలస్యం...

## నలుగురు టీచర్లకు

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 6:**

సమయానికి పాఠశాలకు హాజరు కాని నలుగురు ఉపాధ్యాయులకు డీఈవో అశోక్ షోకాజ్ నోటీసులను అందజేశారు. గురువారం నగరంలోని వినాయక నగర్ ప్రాథమికోన్నత పాఠశాలను డిఇఓ ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఆ సమయంలో టీచర్లు రాకపో వడంతో నోటీసులు ఇచ్చారు. పాఠశాలలకు సమయా నికి ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న వారిలో పద్మావతి, భారతి, విజయశాంతి, కరుణ ఉన్నారు.



# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

**వాటికి దూరంగా ఉండడమే మేలు**



**హైదరాబాద్:** ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు

ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అద్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి.

# అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్ !



అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షిం చుకోబోతు న్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజీవ్రాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజీవ్రాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంత సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయీంగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువతో అరవింద్ కేజీవ్రాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం

ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజీవ్రాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు.

# ఇంకా కాలి గాయం తగ్గలేదే





రష్మిక, విజయ్ దేవరకొండ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని, పీకల్లోతు ప్రేమలో ఉన్నారని రూమర్లు వస్తూనే ఉంటాయి. ఈ రూమర్లకు బలం చేకూర్చేలా ఇద్దరూ కలిసి వెకేషన్లకు వెళ్తుండటం, ఒకరు వేసుకున్న టీ షర్టుని ఇంకోకొరు వేసుకోవడం, ఒకరు ధరించిన టోపీ, కళ్లద్దాల్ని మరొకరు ధరిస్తూ కనిపించడం వంటి వాటితో ఈ రూమర్లకు బలం చేకూర్చినట్టుగా అవుతుంది. తాజాగా మరోసారి నెట్టింట్లో ఈ ఇద్దరూ కలిసి కనిపించారు.

విజయ్ దేవరకొండ, రష్మిక రిలేషన్ షిప్ గురించి, డేటింగ్ వ్యవహారం గురించి సోషల్ మీడియాలో నిత్యం మాట్లాడుకుంటూనే ఉంటారన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ స్టేటస్‌ను కన్ఫామ్ చేయడం లేదు గానీ.. నేరుగా పెళ్లి ప్రకటన ఇస్తారని అంతా అనుకుంటున్నారు. ఈ ఏడ్షాదే వీరిద్దరికీ పెళ్లి అవుతుందని కూడా అంటున్నారు. ఇక అన్ స్టాపబుల్ షోలో బాలయ్య, నాగవంశీ ముచ్చట్లతో వీరిద్దరి రిలేషన్ మీద మరోసారి చర్చలు జరిగాయి. రష్మిక పెళ్లి టాపిక్‌ను బాలయ్య తీయడంతో నెట్టింట్లో మరోసారి రచ్చగా మారింది.

ఇక ప్రస్తుతం రష్మిక కాలి గాయంతో ఇంటికే పరిమితమైందని అంతా అనుకున్నారు. కానీ విజయ్‌తో పాటుగా జిమ్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. విజయ్, రష్మికలు జిమ్ నుంచి బయటకు వస్తున్న వీడియో ఒకటి నెట్టింట్లో వైరల్ అవుతోంది. వీల్ చైర్‌లో రష్మిక కనిపిస్తోంది. డాక్టర్లు రెస్ట్ తీసుకోవాలని చెప్పినా కూడా ఇలా బయటకు వస్తున్నట్టుగా కనిపిస్తోంది. రష్మిక ప్రస్తుతం ఛావా ప్రమోషన్స్‌లోనూ ఇలానే వీల్ చైర్ మీదే సందడి చేస్తోంది.

ప్రస్తుతం రష్మిక, విజయ్ జిమ్ నుంచి బయటకు వస్తున్న వీడియో అయితే కనిపిస్తోంది. నెట్టింట్లో ఈ వీడియో బాగానే కనిపిస్తోంది. ఇక వీరిద్దరూ అధికారికంగా ప్రకటించడమే తరువాయి అన్నట్టుగా మారింది. ఈ ఏడాదిలో పెళ్లి పీటలెక్కుతారని అంతా ఫిక్స్ అయ్యారు. మరి ఈ రౌడీ హీరో తన రౌడీ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెబుతాడో లేదో చూడాలి. ఇప్పటికి అయితే విజయ్ తన సినిమాని ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు. గౌతమ్ తిన్ననూరితో విజయ్ చేస్తున్న 12 టైటిల్ టీజర్, గ్లింప్స్ రెడీగా ఉందన్న సంగతి తెలిసిందే. ఇక అనిరుధ్ వర్క్ ఫినిష్ చేస్తే త్వరలోనే టైటిల్‌తో పాటు ఓ టీజరో, గ్లింప్సో ప్రకటిస్తారని అంటున్నారు. ఇక రాహుల్ సంకృత్యాన్ సినిమాలో విజయ్ సరసన రష్మిక నటిస్తుందనే వార్తలు కూడా వైరల్ అవుతున్నాయి. దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఆమె విలనా?




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో ఓ గ్లోబ్ ట్రాటింగ్ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను వంటి వర్కింగ్ టైటిల్స్ తో పిలుచుకుంటున్నారు. అధికారికంగా ప్రకటించకుండానే జక్కన్న సైలెంట్ గా పనులు కానిచ్చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో నటించే నటీనటుల గురించి అనేక రూమర్స్ ప్రచారంలో ఉన్నాయి. ముఖ్యంగా హీరోయిన్, విలన్ పాత్రలకు సంబంధించి అనేక వార్తలు వినిపిస్తున్నాయి.

మహేశ్ బాబు, రాజమౌళి సినిమాలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా జోనస్ హీరోయిన్ గా నటించనుందని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. మేకర్స్ ఈ విషయాన్ని అఫిషియల్ గా అనౌన్స్ చేయకపోయినా, ఇటీవల ప్రియాంక హైదరాబాద్ కు రావడంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చేసింది. ఆ తర్వాత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో ఆమె దిగిన ఫోటో బయటకు రాగానే హీరోయిన్ లాక్ అయిపోయిందనే నిర్ణయానికి వచ్చేసారు. అయితే ఇంతలోనే ప్రియాంక ఈ సినిమాలో హీరోయిన్ కాదని, విలన్ అనే ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

మూవీలో ప్రియాంక చోప్రా నెగెటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్ర పోషించనుందని అంటున్నారు. లేడీ విలన్ గా ఓ పవర్ ఫుల్ రోల్ లో బాలీవుడ్ బ్యూటీ కనిపించనుందని టాక్ నడుస్తోంది. దీంతో ఎప్పటిలాగే హీరోయిన్ గా ఓ హాలీవుడ్ బ్యూటీని ప్రచారం మళ్ళీ ఊపందుకుంది. రాజమౌళి సినిమాలో నెగెటివ్ క్యారెక్టర్స్ కూడా ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. ఒకవేళ నిజంగానే ఇప్పుడు ప్రియాంక విలన్ రోల్ చేసినా, అందులో కచ్చితంగా ఏదో స్పెషాలిటీ ఉంటుందని భావించవచ్చు.

# తండేల్‌కు టికెట్ రేట్లు పెంచిన ప్రభుత్వం..



తండేల్ సినిమాకు తెలంగాణలో టికెట్ రేట్లను పెంచలేదు. ఇక ఏపీలో మాత్రం సింగిల్ స్క్రీన్‌లో 50, మల్టీప్లెక్సులో 75 పెంచుకునే అవకాశం ఇచ్చింది. దీంతో ఏపీ ప్రభుత్వానికి గీతా ఆర్ట్స్, బన్నీ వాస్ థాంక్స్ చెప్పారు. నాగ చైతన్య మాత్రం ఇంకా దీనిపై స్పందించలేదు. ఈ సినిమాకి కూడా టికెట్ రేట్లు పెంచుతారా? అని కొంత మంది నెటిజన్లు ట్రోలింగ్ చేస్తున్నారు. హీరో ఇంకా ఎందుకు స్పందించలేదు? అని కామెంట్లు పెడుతున్నారు. తండేల్ సినిమా ఫిబ్రవరి 7న రాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ పీక్స్‌కు చేరుకున్నాయి. మీడియాలో వరుస ఇంటర్వ్యూలతో తండేల్ టీం సందడి చేస్తోంది. ఇక ఇప్పటికే నైజాం ఏరియాలో బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం అయితే ఇకపై ఏ సినిమాకీ అదనపు షోలు, టికెట్ రేట్ల పెంపు ఇవ్వదన్న సంగతి తెలిసిందే. ఈ మేరకు హైకోర్టు ఆర్డర్స్ కూడా ఉన్నాయి. దీంతో ఇక్కడ తండేల్ సినిమాకు ఎలాంటి హైక్స్ రాలేదు. ఇక ఏపీలో టికెట్ రేట్ల పెంపు కోసం టీం ప్రయత్నం చేసింది.

బన్నీ వాస్, గీతా ఆర్ట్స్ ఈ మేరకు గట్టిగానే ప్రయత్నాలు చేసినట్టుగా ఉంది. దీంతో ఏపీ ప్రభుత్వం నుంచి సానుకూలంగా స్పందన లభించింది. సింగిల్ స్క్రీన్లలో రూ. 50, మల్టీప్లెక్సుల్లో రూ. 75 పెంచుకునే వీలు కల్పించింది. ఈ రేట్లు కూడా ఓ వారం రోజుల పాటే ఉండాలని ఏపీ ప్రభుత్వం చెప్పింది. ఈ మేరకు రేట్లు పెంచిన ప్రభుత్వానికి గీతా ఆర్ట్స్, బన్నీ వాస్ థాంక్స్ చెప్పారు. ఇక ఈ టికెట్ రేట్ల పెంపు మీద సోషల్ మీడియాలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

తండేల్ సినిమాకి టికెట్ రేట్లు పెంచాల్సిన అవసరం ఏం వచ్చింది? అదేమైనా వందల కోట్ల బడ్జెట్ పెట్టి తీసిందా? ప్రతీ సినిమాకు ఇలా టికెట్ రేట్లు పెంచుకుంటూ పోతే.. సామాన్యుడు అసలు థియేటర్ వైపు చూస్తాడా? అంటూ కామెంట్లు చేస్తున్నారు. అసలే ఇప్పుడు జనాలు ఎక్కువగా థియేటర్లకు రావడం లేదంటే ఇలా ప్రతీ చిత్రానికి టికెట్ రేట్లు పెంచుకుంటూ పోతే ఎలా అని కొందరు అంటున్నారు. హీరో నాగ చైతన్య ఇంకా స్పందించలేదు.. ప్రభుత్వానికి థాంక్స్ చెప్పలేదు కదా అని ట్వీట్లు పెడుతున్నారు. అయితే మరి కాసేపట్లో నాగ చైతన్య కూడా ట్వీట్ చేసేలా ఉన్నాడనిపిస్తోంది. ఇప్పటికే తండేల్ మీద మంచి హైప్ ఏర్పడిన సంగతి తెలిసిందే. సాయి పల్లవి మ్యాజిక్, దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ ఈ మూవీకి కలిసి వచ్చేలానే ఉంది. ఈ మూవీతో నాగ చైతన్యకు వంద కోట్ల బొమ్మ పడేలానే ఉందని అంతా అనుకుంటున్నారు.

# తల్లిని ఎత్తుకున్న శ్రీలీల..





శ్రీలీల చేతిలో ప్రస్తుతం చాలానే ప్రాజెక్టులు ఉన్నాయి. ఇటీవల పుష్ప 2 సినిమాలో కిస్సిక్ సాంగ్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ కిక్కిచ్చింది ఈ బ్యూటీ. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ స్పెషల్ సాంగ్ చేసిన శ్రీలీల ఇందులో అల్లు అర్జున్ పక్కన డ్యాన్స్ ఇరగదీసింది. పుష్ప 2 తర్వాత రవితేజతో మాస్ జాతర అనే సినిమా చేస్తుంది శ్రీలీల. ఇక తాజాగా తన తల్లి పుట్టిన రోజును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

హీరోయిన్ శ్రీలీల ప్రస్తుతం పుష్ప 2 సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తుంది. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ స్పెషల్ సాంగ్ చేసిన శ్రీలీలకి సూపర్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పుష్ప 2లో ఆమె చేసిన కిస్సిక్ సాంగ్ అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అయింది. థియేటర్లలో ఈ పాట మోత మోగిపోయింది. ఇక ప్రస్తుతం మళ్లీ హీరోయిన్ రోల్స్ చేస్తూ బిజీ అయిపోయింది శ్రీలీల. నితిన్‌తో రాబిన్‌హుడ్, రవితేజతో మాస్ జాతర, శివకార్తికేయన్‌తో పరాశక్తి చిత్రాల్లో నటిస్తుంది శ్రీలీల.

తాజాగా తన తల్లి స్వర్ణలత పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్ పార్టీ ఇచ్చింది శ్రీలీల. తన తల్లితో కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తన తల్లి కేక్ కట్ చేసే ముందు ఆమెని పైకి ఎత్తుకొని తెగ ఆనందపడిపోయింది శ్రీలీల. కానీ తన కూతురు అలా ఎత్తుకునే సరికి స్వర్ణలత కాస్త షాకయ్యారు. ఇక ఆమెని కిందకి దించేసి చూశావా నా బలం అంటూ శ్రీలీల అనడం చాలా క్యూట్‌గా ఉంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు శ్రీలీలకి చాలా బలం ఉందయ్యో అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక తన తల్లి పుట్టినరోజు సందర్భంగా నిన్న ఓ స్పెషల్ పోస్ట్ పెట్టింది శ్రీలీల. తన తల్లితో తీసుకున్న ఫొటోలని షేర్ చేస్తూ నీ కడుపున పుట్టడం నిజంగా నా అదృష్ట అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. శ్రీలీల తల్లి స్వర్ణలత డాక్టర్ అన్న విషయం తెలిసిందే. గైనకాలజిస్ట్‌గా ఆమె ఎంతో కాలం పని చేశారు. ఇక శ్రీలీల కూడా ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతుంది. అటు చదువు ఇటు కెరీర్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తుంది ఈ బ్యూటీ. అమెరికాలో స్థిరపడ్డ తెలుగు కుటుంబంలో పుట్టింది శ్రీలీల.

# ఎన్టీఆర్ పేరుతో ఫిఫా వరల్డ్ కప్ పోస్టర్..



సినిమాతో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కు గ్లోబల్ స్టార్ డమ్ వచ్చింది. ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ఆయన పోషించిన కొమురం భీమ్ పాత్రకు అద్భుతమైన ప్రశంసలు దక్కాయి. ఓటీటీలోకి వచ్చిన తర్వాత సినిమా వెస్ట్రన్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించడం.. 'నాటు నాటు' పాట ఆస్కార్ అవార్డ్ సాధించడంతో పలు అంతర్జాతీయ వేదికల మీద తారక్ పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఇప్పుడు ఏకంగా తన సోషల్ మీడియా పోస్ట్‌లో ఎన్టీఆర్ గురించి ప్రస్తావించడం నెట్టింట వైరల్ గా మారింది. దిగ్గజ ఫుట్ బాల్ ఆటగాళ్లు నెయ్‌మార్, కర్లిటోస్ టేవెజ్, క్రిస్టియానో రొనాల్డో ఈరోజు ఫిబ్రవరి 5న తమ బర్త్ డేని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఫిఫా వరల్డ్ కప్ తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా ముగ్గురికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసింది. అయితే ఏదో మాములుగా విషెష్ చెప్పి సరిపెట్టకుండా, ఓ స్పెషల్ పోస్టర్ ను డిజైన్ చేసారు. పుట్టినరోజు అయినప్పుడు మూడ్ ఇలా ఉంటుందంటూ.. ముగ్గురూ మూవీలోని ఐకానిక్ 'నాటు నాటు' హుక్ స్టెప్ వేస్తున్నట్లుగా స్కెచ్ ఆర్ట్‌ను రూపొందించారు. అంతేకాదు ముగ్గురి పేర్లలోని మొదటి అక్షరాలను హైలైట్ చేస్తూ.. అనే వచ్చేలా వారి ఇమేజెస్ ను జోడించారు. పేరుతో నాటు నాటు స్టెప్పులతో ఫిఫా ప్రపంచ కప్ డిజైన్ చేసిన ఈ పోస్టర్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఇది క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పటికే ఈ పోస్టుకి పైగా లైక్స్ వచ్చాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీకి 50 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. అందుకే లక్షల కొలదీ లైక్స్, కామెంట్స్ వస్తున్నాయి. ఇక ఈ పోస్టుపై జూనియర్ ఎన్టీఆర్ కూడా స్పందించారు. "హాహా.. హ్యాపీ బర్త్ డే నెయ్‌మార్, టేవెజ్, రొనాల్డో" అని కామెంట్ పెట్టారు. ఇదే క్రమంలో 'ఆర్ఆర్ఆర్' మూవీ టీమ్ స్పందిస్తూ.. మూడు హార్ట్ సింబల్స్‌ను పోస్ట్ చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన గేమ్ ఫుట్‌బాల్. ఎంతో ప్రఖ్యాతి గాంచిన మేజర్ ఫుట్‌బాల్ టోర్నీ అయిన ఫిఫా వరల్డ్ కప్ తమ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో ఇలా పేరుతో పోస్ట్ పెట్టడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ కు గ్లోబల్ వైడ్ గా గుర్తింపు వచ్చిందని చెప్పడానికి ఇదే నిదర్శనమని.. నిజమైన గ్లోబల్ స్టార్ అని ప్రూవ్ అయిందని కామెంట్స్ చేస్తున్నారు. ఫిఫా పోస్ట్, తారక్ కామెంట్ ను స్క్రీన్ షాట్ తీసి సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. ఎన్టీఆర్ సినిమాల విషయానికొస్తే.. చివరగా 'దేవర 1' మూవీతో అభిమానులను అలరించారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం.. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ చేయబడిన తర్వాత ఓటీటీలోనూ విశేష ఆదరణ దక్కింది. గత పన్నెండు వారాలుగా టాప్ ట్రెండింగ్ లిస్టులో ఉంటోంది.

# నిర్మాతకి బండ్ల గణేష్ కౌంటర్





పవన్ కళ్యాణ్, మహేష్ బాబు లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేశారు నిర్మాత శింగనమల రమేష్ బాబు. అయితే కొంతకాలంగా ఆయన ఎలాంటి సినిమాలూ చేయడం లేదు. కానీ తాజాగా ఓ ప్రెస్ మీట్ నిర్వహించి పవన్, మహేష్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కొమురం పులి, ఖలేజా సినిమాలు నిర్మించడం వల్ల తనకి రూ.100 కోట్ల నష్టం వచ్చిందంటూ రమేష్ చెప్పుకొచ్చారు. ఇక ఈ కామెంట్లపై పవన్ కళ్యాణ్ భక్తుడు, నిర్మాత బండ్ల గణేష్ కౌంటర్ ఇచ్చారు. సినీ ఇండస్ట్రీలో హిట్స్ కంటే ఫ్లాపులే ఎక్కువ వస్తుంటాయి. 100 శాతంలో కేవలం 10 శాతం సక్సెస్ రేటు ఉన్న ఇండస్ట్రీ సినీ పరిశ్రమ. అయినా సరే ఒక ప్యాషన్, కలలతో భారీ బడ్జెట్ పెట్టి మరీ సినిమాలు చేస్తుంటారు. అలా అప్పట్లోనే భారీగా ఖర్చు పెట్టి పవన్ కళ్యాణ్, మహేష్ బాబు లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేశారు నిర్మాత శింగనమల రమేష్ బాబు. 2010లో పవన్ కళ్యాణ్‌తో కొమురం పులి, మహేష్ బాబుతో ఖలేజా సినిలు నిర్మించారు రమేష్. అయితే ఈ రెండు చిత్రాలు డిజాస్టర్ కావడంతో అప్పటి నుంచి సినిమాలకి దూరమయ్యారు. అయితే తాజాగా ఆయన ఓ ప్రెస్ మీట్ నిర్వహించారు. 'విధి వంచనకి తలవంచని ధైర్యం' పేరుతో నిర్వహించి ఈ ప్రెస్ మీట్‌లో పవన్ కళ్యాణ్, మహేష్ బాబు సంచలన కామెంట్లు చేశారు రమేష్. "ఈ మధ్య శంకర్, రాజమౌళి సినిమాల ప్రొడక్షన్ కోసం మూడు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుంది. రీసెంట్‌గా 'పుష్ప 2' సినిమా కూడా మూడేళ్లు తీశారు. కానీ నేను నిర్మాణంలో ఉన్న రోజుల్లో మూడేళ్ళ సినిమా అనే టాపిక్‌యే లేదు. ఆరు నెలల నుంచి ఏడాది లోపే సినిమాలు పూర్తయ్యేవి. కానీ నా ఫేట్, బ్యాడ్ లక్ అంతే.. 'కొమురం పులి', 'ఖలేజా' సినిమాలకి మూడు ఏళ్లు టైం పట్టింది. మూడేళ్లకి మెయింటనెన్స్, ప్రొడక్షన్ ఖర్చు, ఆఫీసు ఖర్చు, జీతాలు ఇలా ఎన్ని ఉంటాయనేది ఒక ప్రొడ్యూసర్ కే తెలుస్తుంది. ఈ రెండు చిత్రాల వల్ల నాకు రూ.100 కోట్ల నష్టం వచ్చింది" అంటూ రమేష్ చెప్పారు. ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిర్మాత రూ.100 కోట్లకి పైగా నష్టపోతే హీరోలు కనీసం అయ్యో పాపం కూడా అనలేదని రమేష్ బాధపడ్డారు. అయితే ఈ కామెంట్లపై పవన్ కళ్యాణ్ ఆత్మీయుడు, నిర్మాత బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యారు. రమేష్‌ని ఉద్దేశించి ఓ ట్వీట్ చేశారు.